

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శుక్రవారం, 28 జూన్ 2024


## వైసీపీ వాళ్ళు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా వేదనకు గురి చేశారు

* పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏడాదిన్నరగా జీతాలు కూడా చెల్లించలేదా?
* ఒక్కో విభాగం లెక్కలు చూస్తుంటే వైసీపీ పాలకుల ఆర్థిక అరాచకం ఆందోళన కలిగిస్తోంది
* బ్లాక్ లిస్టులో ఉన్న కాంట్రాక్టర్లకు పనులు ఎలా అప్పగించారు?
* అలాంటి కాంట్రాక్టర్లకు బిల్లులు ఏ మేరకు చెల్లించారో నివేదిక ఇవ్వండి
* గ్రామాలవారీగా చేపట్టిన పనుల వివరాలు స్థానిక ప్రజలకు తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయాలి
* పి.ఆర్. అండ్ ఆర్డీ, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజినీరింగ్ విభాగాల సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: డేటా ఎంట్రీ ఆపరేటర్లు లాంటి చిరుద్యోగులకు ఏడాదిన్నరగా జీతాలు చెల్లించకుండా వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్వాకం మూలంగా ఆ చిన్నపాటి ఉద్యోగుల కుటుంబాలు వేదనతో ఉన్నాయి... ఒక్కో విభాగం లెక్కలు చూస్తుంటే వైసీపీ పాలకుల ఆర్థిక అరాచకం ఏ స్థాయిలో ఉందో తెలుస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పి.ఆర్. అండ్ ఆర్డీ, ఆర్.డబ్ల్యూ.ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. కచ్చితంగా ప్రతి శాఖలో గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలు, నిధుల మళ్లింపుపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. గురువారం ఉదయం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో పి.ఆర్. అండ్ ఆర్డీ, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజినీరింగ్ విభాగాల సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రివర్యులు బయలుదేరగా క్యాంపు కార్యాలయం వెలుపల వేచి ఉన్నవారిని చూసి వాహనం నిలిపారు. పి.ఆర్. ఇంజినీరింగ్ విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పని చేస్తున్న మహిళలు తమకు ఏడాదిన్నరగా జీతాలు చెల్లించడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. తమకు రావలసిన జీతాలు చెల్లించే ఏర్పాటు చేయాలని, ఉద్యోగ భద్రత ఇవ్వాలని కోరారు. ఈ విధంగా బాధపడుతున్నవారు 129మంది ఉన్నామని, పిల్లల చదువులు, కుటుంబ సభ్యుల ఆరోగ్య ఖర్చులకు కూడా ఇబ్బందులుపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వారితో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ 'శాఖాపరమైన సమీక్షలు మొదలుపెట్టి, వివిధ పథకాల అమలు, నిధుల వినియోగంపై నివేదికలు పరిశీలిస్తున్నాము. కచ్చితంగా ఈ అంశాన్ని చర్చిస్తాము' అన్నారు.



* రోడ్లు ధ్వంసమైపోయాయి

సమీక్ష సమావేశంలో ప్రధానంగా ఇంజినీరింగ్ విభాగం మొదలుపెట్టిన రోడ్లు, వంతెనల పనులు, వాటికి కేంద్రం నుంచి వచ్చిన నిధులు, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బంక్ (ఏఐఐబీ) నుంచి సమీకరించిన రుణం.. వాటి వినియోగంపై కూలంకషంగా చర్చించారు. ప్రధానంగా కేంద్రం అమలు చేసే పి.ఎం.జి.ఎస్.వై., ఆర్.సి.పి.డబ్ల్యూ.ఈ., ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకాల ద్వారా వచ్చిన నిధులు ఏ మేరకు వినియోగించారో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు, అందుకు కారణాలను తెలిపే నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రహదారులు పాడైపోయిన తీరుపై చర్చించారు. ఏ మేరకు దెబ్బ తిన్నాయో, ఎంత కాలం నుంచి మరమ్మతులు చేయడం లేదో చెబుతూ, రోడ్ల కోసం కేటాయించిన నిధులను ఏం చేశారో తెలుపుతూ నివేదిక ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏఐఐబీ నుంచి వచ్చిన రుణాన్ని వినియోగించుకోవడంలోనూ గత ప్రభుత్వ వైఫల్యాలను గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారులు వేస్తే ఆ మొత్తాన్ని రీ ఎంబర్స్ చేస్తామని ఏఐఐబీ చెప్పిందని తెలిసి ఉప ముఖ్యమంత్రివర్యులు ఆశ్చర్యపోయారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం చేపట్టే పనులను సకాలంలో పూర్తి చేయకుండా, నిబంధనలకు విరుద్ధంగా, నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడుతున్నారా లేదా అని ప్రశ్నించారు. బ్లాక్ లిస్టులో ఉన్నవారికి ఏ విధంగా పనులు అప్పగిస్తున్నారు, ఆ జాబితాలో ఉన్నవారికి బిల్లులు చెల్లింపులు ఎలా చేశారో తెలుపుతూ వివరాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. నాణ్యతా ప్రమాణాలు పరిశీలనకు క్వాలిటీ విభాగాన్ని బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ నిధులతో ఏ ప్రాంతంలో ఏ పని చేస్తున్నామో, అందుకు సంబంధించి అనుసరించాల్సిన నాణ్యతా ప్రమాణాలు, బడ్జెట్ వివరాలు ప్రజలకు తెలియచేసేలా బోర్డులు పెట్టాలనే నిబంధన ఉన్నా ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. కచ్చితంగా ఆ బోర్డులు ఏర్పాటు చేయాలని, శాఖ చేసే పనుల వివరాలు స్థానికులకు తెలియచేయాల"ని ఆదేశించారు. ఈ సమావేశంలో పి.ఆర్. అండ్ ఆర్.డి. ముఖ్య కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, ఆ శాఖ ఈ.ఎన్.సీ. శ్రీ బాలు నాయక్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఆక్రమించి కట్టిన కట్టడాలను అడ్డుకుంటాం: జనసేన పార్టీ నేతలు



శతఘ్ని న్యూస్: తిరుమల కొండపై వైసీపీ ప్రభుత్వ హయాంలో స్పెషల్ ఆఫీసర్ ధర్మారెడ్డి పాలనలో శారదా పీఠం తోసహ మరో 32 మఠాల ద్వారా అవినీతి కుంభకోణాన్ని కొనసాగించారని, జనసేన పార్టీ నేతలు ఆరోపించారు. స్థానిక హోటల్ నందు గురువారం జనసేన నేతలు కిరణ్ రాయల్ తదితరులు మాట్లాడుతూ... టిటిడి వసతి గృహాలలో గదులు లేవని కావాలంటే మఠాల కెళ్ళమని ఎంప్లాయిస్ ద్వారానే మఠాల వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతూ... అధిక మొత్తంలో భక్తుల ధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. 2004లో కొండపై నాలుగు మఠాలుమాత్రమే ఉండేవన్నారు. ఈ మఠాల వెనుక ఇద్దరు ప్రధాన సూత్రధారులు ఉన్నారన్నారు. వీటిపై టీటీడీ కొత్త ఈవో మరియు ఎస్పీలను కలసి ఈ అవినీతి, గత కుంభకోణాలను బయటపెడతామన్నారు. కార్పొరేషన్ ఉప మేయర్ అభినయ్ రెడ్డి రాజీనామా బహిర్గతం ఎందుకు చేయలేదని కిరణ్ ప్రశ్నించారు. ఫేస్బుక్లో పెట్టిన మాత్రాన అది అందరికీ తెలియదన్నారు. టీటీడీకి సంబంధించిన అన్ని డిపార్ట్మెంట్లలో జరిగిన అవినీతి అక్రమాలకు జనసేన టిడిపి అధినేతల దృష్టికి తీసుకువెళతామన్నారు. ఈ సందర్భంగా తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ మాట్లాడుతూ తిరుమలలో మఠాలు అన్నీ వైకాపా నాయకుల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. గత 5 సంవత్సరాలలో తిరుమలలో అన్ని శాఖలలో అవినీతి జరిగింది. అన్నిటినీ బయటికి తీస్తాం. వ్యాసరాజ మఠం కేంద్రంగా దోపిడీ జరుగుతోంది. ఇది పెద్ద స్కాం, నెలకు 70 నుంచి 80 లక్షలు వసూలు చేస్తున్నారు. వాటిలో పోలీసులకు, నాయకులకు, అధికారులకు వాటా ఇస్తున్నారు. తిరుమల మఠాలు కేంద్రంగా అసాంఘిక కేంద్రాలుగా మారే అవకాశం ఉంది. భక్తులకు తక్కువ ధరకు వసతి కల్పించాలి. సెల్లార్ లో విశాఖ పీఠంలో రహస్య గదులు నిర్మించారు. వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా జనవరి 4వ తేది కేటాయిస్తే ఏప్రిల్ లో రాజీనామా చేశారు. నాలుగు నెలల కాలంలో నగర పాలక సంస్థలో ఏమి జరిగిందో తెలియాలి. పవన్ కళ్యాణ్ దృష్టికి చంద్రబాబు దృష్టికి తీస్కుకెళ్తామని. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రక్షాళన చేస్తామని అన్నారు. ఈ మీడియా సమావేశంలో జనసేన పార్టీ ముఖ్య నేతలు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 28 జూన్ 2024







# నిష్పక్షపాత జర్నలిజం విలువల నదీ ప్రవాహం... రామోజీరావు

* ప్రభుత్వానికి ప్రజలకీ మధ్య వారధిలా చివరి వరకు పని చేశారు
* ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తపించిన మేరునగం
* నమ్మిన దారిలో నిజాయతీగా వెళ్ళమని శ్రీ రామోజీరావు చేసిన సూచనలు నాకు ఇప్పటికీ గుర్తే
* గత ప్రభుత్వంలో ఎన్ని బెదిరింపులు వచ్చినా వెరవలేదు
* జర్నలిస్టులకు ఆయన ప్రయాణం ఓ మార్గదర్శకం
* పద్మ విభూషణ్ శ్రీ రామోజీరావు సంస్మరణ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: 'ప్రజా క్షేమం, ప్రజా అవసరం, ప్రజల అభ్యున్నతి ధ్యేయంగా నిష్పక్షపాతంగా పాత్రికేయ ప్రమాణాలు పాటించిన మహనీయుడు శ్రీ రామోజీరావు గారు. పాలనాక్షేత్రంలో ఏం జరుగుతుందో ప్రజాక్షేత్రానికి కళ్లకు కట్టినట్లుగా చూపించే ఆయన జర్నలిజం విలువలు తరతరాల జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమ'ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖా మాత్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు అన్నారు. పద్మ విభూషణ్, ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మెన్ శ్రీ రామోజీరావు గారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున గురువారం విజయవాడలో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొని శ్రీ రామోజీరావు గారికి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ నీరబ్ కుమార్ ప్రసాద్ గారు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ రామోజీరావు గారి జీవితంలోని ముఖ్యఘట్టాలతో కూడిన ఆర్ట్ గ్యాలరీని తిలకించారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి శ్రీ రామోజీరావు గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంస్మరణ సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "2019లో శ్రీ రామోజీరావు గారితో కలిసి సుదీర్ఘంగా మాట్లాడే అవకాశం చిక్కింది. నమ్ముకున్న దారిలో ప్రజా క్షేత్రంలో ఏమైనా సరే నిజాయతీగా ముందుకు వెళ్లమని ఆయన సూచించిన మాటలు ఇప్పటికీ నాకు గుర్తు. ఈ దేశానికి నిష్పక్షపాతమైన జర్నలిజం ఎంత అవసరమో, ప్రజాస్వామ్య విలువలు కాపాడడానికి ఆయన ఎంత ఆలోచిస్తున్నారో ఆయన మాటల్లో అర్థమైంది. ప్రభుత్వంలో ఏం జరుగుతుందో ప్రజలకు పూర్తి స్థాయిలో పారదర్శకంగా తెలియజెప్పాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. పాలకులు చెప్పే విషయాలు అంతే నిష్పక్షపాతంగా ప్రసారమాధ్యమాలు ప్రజలకు తెలియజేయాలి అన్నది ఆయన ఆకాంక్ష. ప్రభుత్వంలో తప్పు జరిగితే దానిని సూటిగా ప్రజలకు చెప్పడం కూడా ప్రసార మాధ్యమాల బాధ్యతగా భావించారు. జర్నలిజం విలువలు పూర్తిగా పాటిస్తూ తప్పును తప్పుగా చూపడంలో శ్రీ రామోజీరావు గారు ఎన్నో విలువలు పాటించేవారు. తరతమ బేధం లేకుండా తప్పు జరిగితే ఎంతటి వారినైనా కలంతో ప్రశ్నించే జర్నలిస్టులను తయారు చేశారు. ఆయన స్ఫూర్తి నిత్యం ప్రజ్వరిల్లేలా నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వంలో సూక్ష్మమైన విషయాలను సైతం జరుగుతున్న అవినీతి తంతును సైతం ప్రజలకు చూపించడంలో శ్రీరామోజీరావు గారిది విభిన్నమైన శైలి. ఆయన దేనికి వెరవకుండా, భయపడకుండా చేసిన అక్షర ప్రయాణం ఎప్పటికీ చిరస్థాయిగా గుర్తుండిపోతుంది.



* ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి చివరి వరకు తపనపడ్డారు

గత ప్రభుత్వంలో చేసిన తప్పులను పూర్తి స్థాయిలో ప్రజలకు అందించడంలో శ్రీ రామోజీరావు గారు దేన్నీ లెక్క చేయకుండా ముందడుగు వేశారు. గత ప్రభుత్వంలో ఎన్నో వేధింపులు, బెదిరింపులు, దాడులకు వెరవకుండా అక్షర ప్రయాణాన్ని ముందుకు సాగించారు. ఓ వైపు జర్నలిజాన్ని, మరో వైపు వ్యాపార సామ్రాజ్యాన్ని ఉన్నతంగా నడిపారు. గత ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి ఆయనపై రకరకాలుగా దాడులు చేసినా ఏమాత్రం ఆయన పట్టించుకోకుండా ముందుకు కదిలిన తీరు నిజంగా ఓ సాహసం. ప్రజాస్వామ్య పరిరక్షణకు 2024లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావాలని బలంగా కోరుకున్న శ్రీ రామోజీరావు గారు కూటమి ప్రభుత్వ విజయాన్ని జీవిత అంత్య దశలో ఒక రోజంతా ఆనందంగా అనుభవించి కన్నుమూయడం ఈశ్వరేచ్ఛ. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాష్ట్రంలో బలమైన ప్రజా ప్రభుత్వం రావాలన్నది ఆయన ఆకాంక్ష. అది జరిగిన తర్వాతే ఆయన పరలోకాలకు తరలి వెళ్లడం ఆయన బలమైన సంకల్పానికి సంకేతం.

* సమాచార హక్కు చట్టం విలువ అందరికీ తెలియాలని తపించారు

సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు పాలనలో ఏం జరుగుతుందో తెలుసుకునే అవకాశం లభించింది. ప్రభుత్వంలో ఏం జరుగుతుందో ప్రజలు తెలుసుకునే విధంగా తీసుకువచ్చిన చట్టాన్ని ప్రజలందరూ తెలుసుకోవాలి అనే విధంగా ఆయన తన ఈనాడు పత్రిక, ఈటీవీల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గొప్ప చట్టం అందరికీ ఉపయోగపడాలి, ప్రజల్లో అవగాహన రావాలి అని తపించారు. సమాచార హక్కు చట్టం మీద ప్రత్యేకంగా ఒక ఉద్యమం లాంటిది నడిపారు. ఈనాడు – ఈటీవీ కేంద్రంగా సమాచార హక్కు చట్టం ప్రజలకు పూర్తిస్థాయిలో అవగతం అయ్యేలా ఆయన ప్రత్యేకంగా కృషి చేశారు. శ్రీ రామోజీ రావు గారు ఓ చైతన్య ప్రవాహం. అక్షరాలను వాగులుగా, వంకలుగా చేసి ఆయనలో నింపుకొన్న గొప్ప జీవ నది. అది ఎన్నో మైళ్ళు స్ఫూర్తి ప్రయాణం చేసి మన రాష్ట్రంలో తరగని చైతన్య సిరులను నింపింది. శ్రీ రామోజీరావు గారి లాంటి గొప్ప దార్శినికుడి జాడలో మనమంతా నిజాయితీ, నిబద్ధత, నిష్పక్షపాతం అనే సుగుణాలతో ముందుకు సాగాలని అప్పుడే ఆ మహానుభావుడికి నిజమైన నివాళిగా భావిస్తున్నాను" అన్నారు.

## రోటరీ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో జ్యోతుల శ్రీనివాసుకు సన్మానం




శతఘ్ని న్యూస్: కాకినాడ జిల్లా, కాకినాడకు చెందిన రోటరీ బ్లడ్ బ్యాంకు, రోటరీ క్లబ్ గోల్డెన్ జూబ్లీ చారిటబుల్ ట్రస్ట్ ప్రతిష్టాత్మకమైన రక్తదాన శిబిరములలో క్యాంప్ ఆర్గనైజర్ గా వ్యవహరించి విశిష్ట సేవలందించిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమం కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంకు ఆవరణలో నిర్వహినచడం జరిగినది. పిఠాపురం నియోజకవర్గంలో సాయిప్రియ సేవాసమితి స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి ఎంతోమందికి రక్తదానం చేస్తున్న తరుణంలో సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు రక్తదాన సేవలను గుర్తించిన కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంకు రోటరీ క్లబ్ గోల్డెన్ జూబ్లీ చారిటబుల్ ట్రస్ట్ వారు జ్యోతుల శ్రీనివాసును కాకినాడ రోటరీ క్లబ్ కు ఆహ్వానించి గురువారం రోటరీ బ్లడ్ బ్యాంకు చైర్మన్ ఎస్.సి.హెచ్.ఎస్ రామకృష్ణ, కార్యదర్శి వి.వి.వి వర్మ, కోశాధికారి సి.హెచ్ వీర్రాజు, డా.కామరాజు తదితరులు జ్యోతుల శ్రీనివాసుకు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## నామినేటెడ్ పోస్ట్ లు ఇస్తామని డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ భరోసా




శతఘ్ని న్యూస్: సత్యవేడు, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ని సత్యవేడు నియోజకవర్గ ఇంచార్జ్ కొప్పుల లావణ్య కుమార్, జిల్లా లీగల్ సెల్ అడ్వకేట్ హేమ కుమార్, సత్యవేడు మండల అధ్యక్షులు కూరాకుల రూపేష్ మరియు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పమాల అలంకరించారు. హరిప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని నామినేటెడ్ పోస్ట్ లు 1/3 వంతు ఇస్తాము అని భరోసా ఇవ్వడం జరిగింది. హరిప్రసాద్ సమక్షంలో మండలం నుంచి ఇద్దరు నాయకులు మునికుమార్ అమాసరెడ్డి కండ్రిగ, పెద్ద ఈటిపాకం శ్రీనివాసులు పార్టీలో చేరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి జ్యోతిశ్వర్, మునిశేఖర్, ప్రసన్న కుమార్, కార్యదర్శి వెంకయ్య, అనిల్ కుమార్ సంయుక్త కార్యదర్శి ధనుష్, సతీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 28 జూన్ 2024




## అభిమాని ఆటోని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల దంపతులు



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయం నందు బత్తుల అభిమాని మొకమాటి నాగేశ్వరావు నూతనంగా కొనుగోలు చేసిన ప్యాసింజర్ ఆటోని అభిమాని కోరిక మేరకు రిబ్బన్ కట్ చేసి ఆటోని నడిపి వారి వ్యాపార రంగం దినదిన అభివృద్ధి చెందాలని రాజానగరం నియోజకవర్గ ఎన్.డి.ఏ కూటమి జనసేన పార్టీ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో–ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి దేవుణ్ణి ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అయితాబత్తులను అభినందించిన కౌన్సిలర్ గొలకోటి దంపతులు




శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్ డి ఏ కూటమి తెలుగు దేశం అభ్యర్థిగా ఘనవిజయం సాధించిన అయితాబత్తుల అనందరావు గురువారం జరిగిన పురపాలక సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల్లో విజయం సాధించి తొలిసారిగా పురపాలక సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆనందరావును 9వార్డ్ జనసేన కౌన్సిలరు గొలకోటి విజయలక్ష్మి–వాసు దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలబొకే ఇచ్చి అభినందనలు తెలిపారు.

## కంచిపల్లి సత్యవతి చిట్టెమ్మకు నివాళులర్పించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: అమలాపురం, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కంచిపల్లి అబ్బులు తల్లి స్వర్గస్తులవడం జరిగింది. అమలాపురం జనసేన నాయకులు అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ జనసేన నాయకులు కంచిపల్లి అబ్బులు కుటుంబాన్ని పరామర్శించి వారి తల్లి కంచిపల్లి సత్యవతి చిట్టెమ్మ ఆకస్మిక మృతికి సంతాపం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు లింగోలు పండు, మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ నాగ సతీష్, నిమ్మకాయ రాజేష్, నల్లా వెంకటేశ్వరరావు, చెల్లి నాని బాబు, కంకిపాటి వీరబాబు, పిల్లా ప్రసాద్, కటికిరెడ్డి బాబి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణని మర్యాదపూర్వకంగా కలిసిన అమలాపురం జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: పి.గన్నవరం నియోజవర్గం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణని అమలాపురం జనసేన నాయకులు లింగోలు పండు, మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ సతీష్, ఆకుల సూర్యనారాయణ మూర్తి, నిమ్మకాయల రాజేష్, పరమట చిట్టిబాబు గురువారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## విద్యుత్ అధికారులతో అమలాపురం ఎమ్మెల్యే అనందరావు సమీక్ష



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు విద్యుత్ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో మూడు సబ్ స్టేషన్ ఉన్నాయని మరో సబ్ స్టేషన్ అత్యవసరం అని డిఈ రవి కుమార్ వివరించారు. తక్షణమే 40 సెంట్ల స్థలం గుర్తించాలని వెంటనే మాంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే అనందరావు అన్నారు. అదే విధంగా అల్లవరం, అమలాపురం, ఉప్పలగుప్తం మండలాల్లో ఓల్టేజ్ పై పూర్తి వివరాలు ఇస్తే అక్కడకూడా సబ్ స్టేషన్ లు నిర్మిస్తామని ఎమ్మెల్యే అన్నారు. నాలుగు సబ్ స్టేషన్స్ నిర్మాణానికి అంచనాలు తయారు చేయమని ఆదేశాలు జారిచేసారు. ఆక్వా సర్వీస్ తదితర వివరాలను సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఏడిఈ– జి అన్నవరం, ముమ్మిడివరం ఏడి– ఈ వీర భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి సుభాష్



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, శ్రీ ద్రాక్షారామ–శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. దేవస్థానం ఆలయ ఈవో తారకేశ్వరరావు, ఇద్దరు సిబ్బందిపై పలు అవినీతి ఆరోపణలు చేసిన భక్తులు. ఆలయానికి పిలిచే టెండర్లు, ఆలయ ప్రాంగణంలో దుకాణాలు యాజమానుల నుంచి భారీ మొత్తం సొమ్ములు వసూలు చేసి స్వాహా చేశారని పలువురు పిర్యాదు. వైసిపి ప్రభుత్వ హయాంలోనే ఆలయంలో అవినీతికి అంకురార్పణ చేసారు.

**రథం తయారీలో భారీ అవినీతి..**

దాతల సొమ్ముతో రథాన్ని తయారు చేసి మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ పేరు శిలాఫలకంపై ఎలా వేశారు అంటూ ఇవోను నిలదీసిన మంత్రి సుభాష్. రథం నేనే నిర్మిస్తానని చెప్పి మాజీ మంత్రి వేణు వేల కోట్లు దండుకున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి వేణు ఇంట్లో జరిగే ప్రతి కార్యక్రమానికి దేవస్థానం వంటశాల నుంచే ఆహారపదార్థాలు సరఫరా చేయడంపై ఇవోను నిలదీసారు. భీమేశ్వరస్వామి ఆలయాన్ని అవినీతిమయంగా మార్చేసారని, ఆలయ అవినీతిపై విజిలెన్స్ కు పిర్యాదు చేశానని, విచారణ జరుగుతుందని, అవినీతి నిర్మూలన ద్రాక్షారామ నుంచే శ్రీకారం చుట్టానని, రామచంద్రపురం నియోజవర్గంలో అవినీతి జరిగితే ఉపేక్షించేదిలేదని మంత్రి సుభాష్ అన్నారు. తొలుత మంత్రి సుభాష్ భీమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి శ్రీ స్వామి వారి, శ్రీ అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయప్రాంగణం, సప్త గోదావరిని మంత్రి సుభాష్ పరిశీలించారు.


## ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నియోజకవర్గ భేటీ

శతఘ్ని న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గం, 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ నందు జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ కి ఘనస్వాగతం పలికేందుకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో భేటీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటి సారిగా జూన్ 29వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని కొండగట్టు శ్రీ అంజన్న సన్నిధిలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుటకై విచ్చేస్తున్నారని జనసేన నాయకులు మరియు వీర మహిళలు నియోజకవర్గం నుంచి తరలివెళ్లి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయుట కొరకై ముఖ్య నాయకులకు బాధ్యతలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కాకుమాను లక్ష్మణరావు, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పులగం సుబ్బు, పసుపులేటి ప్రసాద్, ఆకాష్ రెడ్డి, మణికంఠ, వీర మహిళలు అడబాల లక్ష్మీ, శిరీష తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 28 జూన్ 2024




## జనసేన పార్టీకి గిరిజన గురుకుల టీచర్ల వినతి





శతఘ్ని న్యూస్: నెల్లూరు, చాలీచాలని జీతం వస్తున్నా, ఇంటిలో మా చంటి బిడ్డలు ఉన్నా గిరిజన గురుకుల బిడ్డల అభ్యున్నతి కోసం దాదాపుగా పది సంవత్సరాల నుంచి పనిచేస్తున్నాం. మా ఉద్యోగాలను డిఎస్సిలో కలవపొద్దు జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చి మాకు న్యాయం జరిపించండి అంటూ 175 మంది గిరిజన గురుకుల పిఈటి, టిజిటి టీచర్లు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ని వారి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2016 సంవత్సరంలో ఔట్సోర్సింగ్ కింద గిరిజన గురుకుల నియామకం జరిగిందని అందులో 250 మంది ఉత్తీర్ణులు దాదాపు పది సంవత్సరాల నుంచి గిరిజన గురుకుల పిల్లలకి పాటలు చేప్తూ జీవితం సాగిస్తున్నామని, చాలీచాలని జీతాలకు కొంతమంది ఈ ఉద్యోగాన్ని వదిలివేసినా మేము ఆ జీతంతోనే పిల్లలకు పాఠాలు చెబుతూ జీవనం సాగిస్తున్నాము. కొత్తగా విడుదల చేసిన మెగా డీఎస్సీలో ఈ ఉద్యోగాల నోటిఫికేషన్ వేయడం వల్ల మేము ఉద్యోగాలు కోల్పోయి వీధిన పడతామని,గత పది సంవత్సరాలుగా నమ్ముకొని పనిచేస్తున్న తమ న్యాయం చేయాలని, ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చి తమకు న్యాయం చేయాలని అభ్యర్థించారు. 2016 సంవత్సరంలో జరిగిన ఎంట్రన్స్ ఎగ్జామ్స్ లో నెగిటివ్ మార్కులు కలిగి ఉండి డిఎస్సి కంటే కష్టమైన పరీక్షల్లో పాసై ఉన్నాం. 10 సంవత్సరాల కాలంలో వయోపరిమితిని కూడా దాటి కొంత మంది ఉన్నాం. వీటిని నమ్ముకొని దాదాపుగా పది సంవత్సరాలు ఉద్యోగాలు చేసి జీవనం సాగిస్తున్నారు. మన 150 మంది ఉద్యోగాలకు సంబంధించి భద్రత కల్పించాల్సిందిగా పవన్ కళ్యాణ్ కి విన్నపం చేసారు. గునుకుల కిషోర్ మాట్లాడుతూ... ఈ విషయాన్ని జనసేన పార్టీ పెద్దల దృష్టికి తీసుకు వస్తామని, ప్రజల సంక్షేమం కోసం అర్జీలు తీసుకుంటున్న పవన్ కళ్యాణ్ గారికి విషయాన్ని జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి అజయ్ కుమార్ కి తెలియపరచి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువస్తామని వారి సమస్యను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం మార్గాలను కనుక్కొని, వారికి అండగా నిలబడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో గిరిజన గురుకుల టీచర్లు కే శ్రీనివాసులు, కెవి రమణయ్య, సురేఖ, అనిత, సుజాత దేవి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధిపై కలెక్టర్ నాగలక్ష్మీ తనదైన ముద్ర వేయాలి



శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన యస్ నాగలక్ష్మి సెల్వరాజన్ ను కలక్టరేట్ లోని ఆమె ఛాంబర్ లో గురువారం జనసేన పార్టీ ఉమ్మడిగుంటూరు జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐదేళ్లుగా అపరిష్కృతంగా మిగిలిపోయిన అభివృద్ధి పనులను ప్రాధాన్యతాక్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ ను ఆయన కోరారు. గతంలో గుంటూరు నగరపాలక సంస్థ కమీషనర్ గా విధులు నిర్వహించిన అనుభవంతో జిల్లా సమగ్రాభివృద్ధిపై నాగలక్ష్మీ తనదైన ముద్ర వేయాలని ఆళ్ళ హరి అభిలాషించారు. సామాన్య ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికై మరింత కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు. అనంతరం స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాన్ని కలెక్టర్ కు ఆళ్ళ హరి బహుకరించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జనసేన పార్టీ రెండో డివిజన్ అధ్యక్షుడు గడ్డం రోశయ్య, సాయి తదితరులున్నారు.

## సమస్యలను పరిష్కరించి ప్రజలకు అండగా ఉండాలి: ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు



శతఘ్ని న్యూస్: కొవ్వూరు, ఎన్.డి.ఏ ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు చాగల్లు మండలం కార్యాలయం నందు అధికారులను సమావేశానికి రమ్మని ప్రజా సమస్యలపై మాట్లాడి సమస్యలను వేంటనే పరిష్కరించి మనల్ని గెలిపించిన ప్రజలకు అండగా ఉండి వారి మన్ననలు పొందాలని అధికారులకు, నాయకులకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు పార్టీలు మండలాధ్యక్షులు, జనసేన–టిడిపి–బిజెపి నాయకులు పెద్దలు అధిక సంఖ్యలో కార్యకర్తలు జనసైనికులు, వీరమహిళలు పాల్గొనడం జరిగింది.

## స్కూల్ కిట్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: పాలకొల్లు నియోజకవర్గం, జున్నూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా వచ్చిన స్కూల్ కిట్ల పంపిణీలో జనసేన వీర మహిళ జుత్తుక ప్రియాంక (రియా) తెలుగుదేశం నాయకులు తులసి రావు, గండేటి శేఖర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు మార్గాన్ని అధికారులతో కలిసి పరిశీలించిన పంచకర్ల రమేష్ బాబు



శతఘ్ని న్యూస్:విశాఖ, జీవీఎంసీ 94వ వార్డు వేపగుంట జంక్షన్ నుండి లక్ష్మీపురం వెళ్ళు రహదారిని అధికారులతో కలిసి పరిశీలించడం జరిగినది. ఈ యొక్క రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేసి నాలుగు రోజుల్లో రోడ్డు పనులు మొదలు పెట్టాలని అధికారులకు సూచించిన పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు. వీరితోపాటు జోన్ 8 జీవీఎంసీ జోనల్ కమిషనర్ గారు హైమావతి గారు ఇంజనీరింగ్ విభాగం అధికారులు రత్నాకర్ గారు విజయకుమార్ కాంట్రాక్టర్ అప్పలనాయుడు మరియు పెందుర్తి మండలం జీవీఎంసీ 94 వార్డు ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సుందరపు సత్యనారాయణని పరామర్శించిన పంచకర్ల రమేష్



శతఘ్ని న్యూస్: వైజాగ్, సబ్బవరం హైవేలో రోడ్డు ప్రమాదానికి గుర్తై తీవ్ర గాయాలు పాలైన ఎలమంచిలి నియోజవర్గం శాసనసభ సభ్యులు సుందరపు విజయ్ కుమార్ తండ్రి సుందరపు సత్యనారాయణని గురువారం అపోలో హాస్పిటల్ కి వెళ్లి ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు పరామర్శించడం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 28 జూన్ 2024

# తాడేపల్లిగూడెంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని మెడికల్ హబ్ గా తయారు చేస్తామని మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో అత్యాధునిక సాంకేతిక టెస్టింగ్ యూనిట్ లు ఉన్నాయని, వాటి ద్వారా నెలకు 22,000 మందికి 90 రకాల పరీక్షలు చేసే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో వాటిని మరింత అభివృద్ధి చేసి పేద ప్రజల ప్రాణాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్య చికిత్సలు అందిస్తామన్నారు. నరసాపురం ఎంపీ, కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపడుతున్నారని ఆయన ద్వారా ఆసుపత్రికి ప్రత్యేక సదుపాయాలతో పాటు మరింతమంది వైద్యుల నియామకం కోసం కృషి చేస్తామన్నారు. తాడేపల్లిగూడెం ఇప్పటికే వంద పడకల ఆసుపత్రి ప్రజలకు సేవలు అందిస్తుండగా మరో 600 పడకలను పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్యులు కూడా వారికి శక్తికి మించి పేద ప్రజలకు సేవలందించి రాష్ట్రంలోనే తాడేపల్లిగూడెంను వైద్యరంగంలో ముందుంచేందుకు కృషి చేయాలన్నారు. అవసరమైతే ప్రైవేట్ హాస్పిటల్ నుంచి వైద్యుల సహకారం కూడా తీసుకుంటామని వారితో ఇప్పటికే మాట్లాడామన్నారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం తాతారావు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ సూర్యనారాయణ మూర్తి మరియు 11 వ వార్డు ఉమ్మడి నాయకులు కాళ్ల గోపి, ఏరుబండి సతీష్, యాదవ శివాజీ, కిషోర్ సాయి జగదీష్, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఉమ్మడి నాయకులు వర్తనపల్లి కాశి, పట్నాల రాంపండు, గురుజు సూరిబాబు, పై బోయిన రఘు, పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, సజ్జ సుబ్బు, మద్దాల మణికుమార్, గుండుమోగుల సురేష్, చాపల రమేష్, కేశవభట్ల విజయ్, రౌతు సోమరాజు, పైబోయిన వెంకటరామయ్య, నీలిపాల దినేష్ యాదవ్, బైయనపాలెపు ముఖేష్, సందాక రమణ, కూచిపూడి వెంకటరత్నజీ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతులమీదుగా పుస్తకాల పంపిణీ



శతఘ్ని న్యూస్: పోలవరం, కొయ్యలగూడెం మండలం – మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల –బయ్యన్నగూడెంను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా పాఠశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణేశ్వరరావు మరియు టీచర్ సిబ్బంది, మరియు కొయ్యలగూడెం మండల జనసేన అధ్యక్షులు తోట రవి, తేజ, జనసేన నాయకులు, పిల్లలకు పుస్తకాలు అందజేశారు.

## ఐటిడిఏ అధికారులతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమీక్షా సమావేశం




శతఘ్ని న్యూస్: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఐటిడిఏ –కన్నాపురం, ప్రాజెక్ట్ ఆఫసర్ యం.సూర్య తేజతో అధికారులతో సమీక్షా కార్యక్రమం నిర్వహించారు. 25డిపార్ట్మెంట్ అధికారులను పరిచయం చేసుకొని, ప్రతి అధికారులను సమగ్ర రికార్డ్స్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో విద్య, వైద్యం, రోడ్లు దుస్థితిని యాక్షన్ ప్లాన్ చేసి ప్రోగ్రాస్ చూపించాలని అధికారులను సూచించారు.

## జనసేన విజయోత్సవసభ

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట, రేబాక గూడుపమ్మతల్లి ఆలయంలో గొడిచెర్ల జనసైనికులు ఏర్పాటు చేసిన విజయోత్సవసభ మరియు విందు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్నికల్లో మంచి మెజారిటీ రావడంలో కీలక పాత్ర వహించిన జనసైనికులను అభినందించి ఇదే విధంగా టీడీపితో కలిసి స్థానిక ఎన్నికలో పని చేయాలని వైసీపీ పార్టీ ప్రజలకు హానికరమని పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి గెడ్డం బుజ్జి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెలగా సుధాకర్, మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి, శ్యామ్, వీరబాబు, ఆనంద్, ప్రసాద్, ఆది, దివాణం, నానాజి, శ్రీను, సాయి, అభిలాష్, చరణ్, కోటీ, సుబ్బు తదితరుల పాల్గొన్నారు.



## జగన్ అధికార భ్రాంతి నుంచి బయటకు రావాలి: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, ప్రతిపక్ష హోదా ఉంటేనే ప్రజా సమస్యలపై వైఎస్ జగన్ పోరాటం చేస్తారా అని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో–కన్వీనర్ పెంటేల బాలాజి ప్రశ్నించారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకర్లతో బాలాజి మాట్లాడారు. జగన్ స్పీకర్ కు రాసిన లేఖను ప్రస్తావిస్తూ తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని జగన్ శాసనసభాపతికి లేఖ రాయడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. మొత్తం సభ్యులలో పదవ వంతు ఉంటేనే ప్రతిపక్ష హోదా వస్తుందన్న విషయం ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు. ఈ విషయంపై కనీస అవగాహన కూడా లేకుండా జగన్ ప్రతిపక్ష హోదా కోరడం విడ్డూరంగా ఉందన్నారు. ఆరుగురు ఎమ్మెల్యేలను పీకేస్తే టిడిపికి ప్రతిపక్ష హోదా పోతుందని తాను గతంలో అన్న మాటలను జగన్ మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అయితేనే మీరు శాసనసభకు వస్తారా? లేకపోతే రారా అంటూ నిలదీశారు. అధికారం కావాలనే భ్రాంతి నుంచి ఇప్పటికైనా జగన్ బయటకు రావాలని బాలాజి హితవు పలికారు. ఎన్నికల్లో జగన్ కు ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చి బుద్ధి చెప్పడంతో ఇప్పుడు ప్రతిపక్ష హోదా పేరుతో కొత్త నాటకాలకు తెరతీసారని మండిపడ్డారు. ప్రజల వద్దకు వెళ్లి ముఖం చూపించుకోలేని జగన్ కుయుక్తులకు తెరతీసారన్నారు. స్పీకర్ ఎన్నిక సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు ఎవరు సభకు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో నష్టపోని వ్యక్తి లేరని, అందుకే జగన్ ఎన్నికలలో ఓటమి పాలయ్యారని వెల్లడించారు. సభ మీద గౌరవం లేని వ్యక్తి ప్రతిపక్ష హోదా గురించి ఎలా మాట్లాడతారని నిలదీశారు.


## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్ర పటాల ఏర్పాటు నూతన ఒరవడికి శ్రీకారం: ములకాల సాయికృష్ణ

శతఘ్ని న్యూస్: రంపచోడవరం, ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రితో పాటు, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాల ఏర్పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో నూతన ఒరవడికి శ్రీకారమని, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ స్పష్టం చేశారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను సాయికృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడారు. స్థానిక తహశీల్దార్ మౌలానా ఫాజిల్ విధి నిర్వహణ విషయంలో అనుసరిస్తున్న క్రమశిక్షణను కొనియాడారు. గత తహసీల్దార్లకు భిన్నంగా మౌలానా ఫాజిల్ ప్రజలతో మమేకమై, తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు తీర్చడంలో చొరవ చూపుతున్నారని, వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు బాగుల ప్రమీలారాణి, మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రామ్మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి బాగుల అంజనరావు, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులు బీరక ప్రకాశరావు, జనసేన పార్టీ మండల యూత్ నాయకులు ముంజపు సాయిరాం, గూటాల సమ్మరాజు, పెదపెట్ల పవన్ కళ్యాణ్, మండల సహాయ కార్యదర్శులు కోట్ల విజయరామరాజు, కొత్తూరి శేషు, ముంజపు శ్రీరామ్, మామిళ్ళ వంశి, కోట్ల సాయి బాబు, కోట్ల పండు తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 28 జూన్ 2024


## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గం, 5 వ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, తెలుగుదేశం పార్టీ ఎస్.సి.సెల్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ పాఠశాల ప్రారంభ సమయంలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్ లు,లంచ్ బాక్స్ లు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, భగవంతుడు ఇచ్చిన దానిలో పేదవారికి చేతనైన సాయం అందించాలని అన్నారు. అంకిత భావంతో ఆశయంతో చేసే సేవలు ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతాయని రెడ్డి అప్పల నాయుడు వెల్లడించారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి గారు ఎంతో ఉత్సాహంతో పనిచేస్తున్నారని,ఇదే ఉత్సాహాన్ని మరింత ముందుకు తీసుకెళ్లి అనేక రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. గత ప్రభుత్వంలో ఎన్నో అవకతవకలు జరిగాయని,ఆ రాక్షసుడి పాలన ఎంతో భయంకరంగా ఉందని తేటతెల్లం అయ్యిందన్నారు. ఈ స్కూల్ లో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తానని,చదువుకునే స్కూల్ ఒక దేవాలయం అని, ఇక్కడి నుండే విద్యార్థిని విద్యార్థులు భావితరాల పౌరులుగా తయారవుతారన్నారు. రానున్న రోజుల్లో ఈ స్కూలుకు మరింత అభివృద్ధి జరిగేలా చూస్తామని స్కూల్ యాజమాన్యానికి ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి గౌరీ శంకర్, నాయకులు వేముల బాలు, లావేటి రమణ, రావాడ లక్ష్మణరావు, జనసేన రవి, బలరాం తెలుగుదేశం పార్టీ మాజీ వార్డు మెంబర్ బాలరాజు, టిడిపి నాయకులు మన్యం కృష్ణ, పరసా రాంబాబు, రాయవరపు బుల్లెబ్బాయ్, మావూరి గంగాధర్ రావు, గంపా విఠల్, పరసా ప్రసాద్ వివిధ హోదాల్లో ఉన్న జనసేన తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యా సామాగ్రి కిట్లు పంపిణీ చేసిన బొమ్మిడి నాయకర్





శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం, నరసాపురం పట్టణం మిషన్ హైస్కూలులో, ఎల్.బి చర్ల గ్రామం జడ్.పి.పి హైస్కూల్ లో మరియు ఎల్.బి చర్ల గ్రామం ఎస్సీ గురుకుల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ విద్యా సామాగ్రి కిట్లు పంపిణీ చేసిన నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె వెంకటరమణ, ఎంఈఓ పుష్పరాజ్యం మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.







## చంద్రపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం కొప్పర్రు గ్రామానికి చెందిన చంద్రపాల్ అనే పారిశుద్ధ్య కార్మికుడు కొప్పర్రు మంచినీటి చెరువు వద్ద మోటర్ వేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టి మరణించిన కారణంగా తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని, ప్రమాదానికి గల కారణాలు తెలుసుకుని, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## డీజీపీ ద్వారక తిరుములరావుని మర్యాదపూర్వకంగా కలిసిన గాదె



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుములరావుని జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా ప్రచార కమిటీ కో–ఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, ఇప్పటం నరసింహారావు, ముమ్మలనేని సతీష్, యడ్ల వెంకటేశ్వరరావు, చింత శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సుగవాసిని కలిసిన జనసేన చేనేత వికాస కార్యదర్శి



శతఘ్ని న్యూస్: రాజంపేట, టిడిపి ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రహ్మణ్యంను రాజంపేటలోని టిడిపి పార్టీ కార్యాలయంలో గురువారం జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని చేనేత కార్మికుల పలు సమస్యలపై ఆయనకు వివరించారు. చేనేత కార్మికుల సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని బాలసుబ్రమణ్యం చెప్పారన్నారు. రాటాల రామయ్య మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలపై జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసా బాలకృష్ణ, అవ్వారు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 28 జూన్ 2024




## కన్నా నాగరాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బొర్రా





శతఘ్ని న్యూస్: గుంటూరు మాజీ మేయర్, టీడిపి యువ నాయకులు కన్నా నాగరాజు జన్మదిన సందర్భంగా హైదరబాద్ లో కలసి శుభాకాంక్షలు తెలియచేసిన సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణని పరామర్శించిన బొర్రా



శతఘ్ని న్యూస్: హైదరాబాద్ లోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ నందు చేతి గూడు సర్జరీ చేయించుకుని కోలుకుంటున్న సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణని సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు పరామర్శించడం జరిగింది.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: చిరంజీవి



శతఘ్ని న్యూస్: హైదరాబాద్: డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి యువత సహకరించాలని టాలీవుడ్ అగ్రనటుడు మెగాస్టార్ చిరంజీవి పిలుపునిచ్చారు.

డ్రగ్స్‌కు ఆకర్షితులై ఎంతో మంది యువత తమ జీవితాలను నాశం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు డ్రగ్స్ రహిత తెలంగాణపై యాంటీ నార్కోటిక్ టీమ్‌కు సహకరిస్తూ తన వంతు బాధ్యతగా ఎక్స్ (ట్విటర్) వేదికగా చిరంజీవి ప్రత్యేక వీడియో విడుదల చేశారు. రాష్ట్రంలో ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నా, కొనుగోలు చేస్తున్నా, వినియోగిస్తున్నా.. వెంటనే యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతారని, బాధితులను శిక్షించడం కన్నా రక్షించడమే ప్రధానంగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పనిచేస్తుందని వివరించారు. డ్రగ్స్ రహిత తెలంగాణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని విజ్ఞప్తి చేశారు.

